# నూతన ఎన్టీఆర్--బాలకృష్ణ బస్ స్టాప్ ప్రారంభం.





## మరిన్ని బస్ షెల్టర్ల నిర్మాణానికి చర్యలు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ.

**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 04:** పట్టణంలో ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో నూతనంగా నిర్మించిన మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌమ, పద్మశ్రీ, డాక్టర్ నందమూరి తారక రామారావు -- బాలకృష్ణ బస్ స్టాప్ ను మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీయుఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఇంచార్జ్ జోనల్ కమిషనర్ తులసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముందుగా తమ స్వచ్ఛంద సహకారంతో ఎన్టీఆర్ --బాలకృష్ణ బస్ స్టాప్‌ను నిర్మించిన దాతలను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.

అనంతరం మాట్లాడుతూ, అనకాపల్లి పట్టణంలో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని బస్ షెల్టర్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అనకాపల్లి ప్రవేశ ప్రాంతమైన జలగలమధుం వద్ద విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో బస్సుల కోసం రోడ్డు పై వేచి ఉండాల్సిన పరిస్థితి ఉన్నందున అక్కడ ఒక ఆధునిక బస్ షెల్టర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా గుండాల జంక్షన్ వద్ద ఒక బస్ షెల్టర్, రైల్వే స్టేషన్ సమీపంలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అనంతరం బస్సు షెల్టర్ బస్సు ఎక్కి ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, ఎన్టీఆర్--బాలకృష్ణ అభిమానులు, కూటమి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగస్ఫూర్తి భావితరాలకు ఆదర్శం.

- కృష్ణదేవిపేటలో ఘనంగా అల్లూరి 129 వ జయంతి వేడుకలు.
- ముఖ్య అతిథిగా శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు.
- అల్లూరి జీవిత చరిత్ర 256 పేజీల గ్రంథా విష్కరణ.



**గొలుగొండ, పెన్ సత్తా, జూలై 04:**విప్లవ జ్యోతి, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 129 వ జయంతి సందర్భంగా గొలుగొండ మండలం కృష్ణదేవిపేట లోని అల్లూరి స్మారక పార్కులో శనివారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు హాజరయ్యారు. స్పీకర్‌తో పాటు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్, జాయింట్ కలెక్టర్ తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను ప్రతిబింబించే 256 పేజీల గ్రంథాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో అల్లూరి సీతారామరాజు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి మన్యం ప్రాంతంలో స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించిన మహోన్నత నాయకుడిగా అల్లూరి చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. అతి చిన్న వయసు లోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఆయన ధైర్యం, దేశభక్తి, త్యాగనిరతి నేటి యువతకు ఆదర్శప్రాయమని చెప్పారు. అల్లూరి ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ 1897 జూలై 4 న జన్మించిన అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. ఆయన దేశభక్తి, నిజాయితీ, ధైర్యసాహసాలు, ప్రజల పట్ల అంకితభావాన్ని యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు త్యాగం, క్రమ శిక్షణ, దేశభక్తి ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే విలువలని అన్నారు. ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకమని, అల్లూరి ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే గొప్ప నివాళి అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి తరం గుర్తుంచుకుని దేశాభివృద్ధికి తమవంతు కృషి చేయాలని సూచించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మాట్లాడుతూ, దేశ స్వేచ్ఛ కోసం ప్రాణాలను అర్పించిన అల్లూరి సీతారామరాజు నిరుపమాన త్యాగాన్ని భారత జాతి ఎన్నటికీ మరువదన్నారు. దేశభక్తి, క్రమ శిక్షణ, సేవాభావం ప్రతి పౌరుడిలో పెంపొందాలని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను ప్రతి విద్యార్థి చదివి ఆయన ధైర్యసాహసాలు, పోరాట పటిమ, నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకుని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు..ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అలాగే వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో వి.వి. రమణ, సాంస్కృతిక శాఖ సంచాలకులు, పర్యాటక శాఖ అధికారులు, కృష్ణదేవిపేట గ్రామ సర్పంచ్, గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళు లర్పించారు.

# అల్లూరి కి నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్.







**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 04:**అల్లూరి సీతారామరాజు 129 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరశు రామ రాజు ఆధ్వర్యంలో విశాఖ బీచ్ రోడ్ లో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం పోరాడుతూ బ్రిటిష్ వారిని సైతం గడగడలాడించిన అల్లూరి కోవకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు బహు తక్కువ అన్నారు. ఆయన మరణించి 100 సంవత్సరాలకు పైగా అయినప్పటికీ కూడా ఆయన పేరును ఇప్పటికీ తలచుకోవడం ఆయన ప్రాముఖ్యతను తెలియజేస్తుందని, రాబోయే కొన్ని తరాలపాటు వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు, దాడి పురుషోత్తం రమేష్, పొలిమేర శ్రీనివాస రావు, బీజేపీ రాష్ట్ర బిల్డింగ్ కమిటీ మెంబర్ బొచ్చా సురేష్ కుమార్, బీజేపీ తూర్పు నియోజకవర్గం ఎస్ఐఆర్ ఇంచార్జి కే రవి రాజ్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి మోహన్ రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కే విజయ బాబు, బీజేపీ జిల్లా కార్యదర్శి లెంక శ్రీరామ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఇప్పిలి మూర్తి, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళు లర్పించారు.

# కాల్ బుక్ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

- లక్ష్యాల సాధనలో వెనుకంజ వేస్తే చర్యలు తప్పవు.
- బలిఘట్టం ఓటర్ల సవరణ ప్రక్రియ పరిశీలనలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.





**నర్సీపట్నం, పెన్ సత్తా, జూలై 04**: ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమ లక్ష్యాల సాధనలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకంజలో ఉండరాదని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ స్పష్టం చేశారు. నర్సీపట్నం మండలం బలిఘట్టం పరిధిలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమ అమలు తీరును క్షేత్రస్థాయిలో శనివారం ఉదయం జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, ఆర్డీవో వి. రమణతో కలసి జిల్లాకలెక్టర్ విజయ కృష్ణన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో వెనుకంజలో ఉండరాదని హితవు పలికారు. అవసరమైతే మండల స్థాయి అధికారుల సహకారం తీసుకొని, నిర్దేశిత గడువు లోగా ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. లక్ష్యాల సాధనలో వెనుకంజ వేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

బీఎల్ఓతో 'కాల్ బుక్' సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి.

ఎన్నికల సంఘం అందిస్తున్న డిజిటల్ సేవలను ప్రజలు ఉపయోగించుకుని ఓటరు సేవలను మరింత సులభతరం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటర్లు ఈసీనెట్ మొబైల్ యాప్ లోని "బుక్ ఏ కాల్ విత్ బిఎల్ఓ" ఆప్షన్ ద్వారా లేదా ఒశీవతీం.వఒఱ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఈ సేవను ఉపయోగించు కోవచ్చని సూచించారు. కాల్ బుక్ చేసిన 48 గంటలలోపు సంబంధిత బీఎల్‌వో స్వయంగా ఓటరును సంప్రదించి, వారికి కావలసిన సమాచారాన్ని అందిస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి పౌరుడూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు. పేరు, వయసు, చిరునామా వంటి వివరాల్లో మార్పులు, సవరణలు ఉంటే ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఈ పర్యటన కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని గడువు లోగా పూర్తి చేయాలి.

నక్కపల్లి లో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్




**నక్కపల్లి, పెన్ సత్తా, జూలై 04:**
జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ - సర్) కార్యక్రమాన్ని నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి పౌరుడి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం నక్కపల్లి మండలంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారుల (బిఎల్ఓ లు) పనితీరును పరిశీలించి, ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లను నమోదు చేయాలని, పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులను నిబంధనలకు అనుగుణంగా నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ఎన్నికల ప్రక్రియకు మూలాధారమని, అందువల్ల ప్రతి నమోదును అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో చేపట్టాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను గడువు లోగా పూర్తి చేసి, ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, తదితర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

- ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా గురుకులాలు, కెజిబివిల అభివృద్ధి
- రూ 1.51 కోట్లతో కెజిబివి నూతన భవనాలు ప్రారంభించిన మంత్రి సవిత



**,పెన్ సత్తా, జులై 04**:గోరంట్ల మండలం ఖాజాపురంలో రూ.1.51 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం మరియు జూనియర్ కళాశాల స్టార్ డార్మిటరీ, అదనపు తరగతి గదుల భవనాలను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవిత ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కెజిబివిలు, గురుకులాలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాలు, నిరంతర విద్యుత్ కోసం ఇన్వర్టర్లు, నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన భోజనం వంటి సౌకర్యాలను కల్పించామని చెప్పారు.అలాగే ప్రతి విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్కూల్ కిట్లను అందజేస్తున్నామని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి సవిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ కిష్టప్ప, ఎస్ఎస్ఏ ఏసిపి వెంకటేశు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి పంచాయతీకి రూ.2 కోట్లు నిధులు

- 'వీబీ-జీ రామ్ జీ' గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన
- పెనుకొండలో రూ.6.45 కోట్లతో దేవాలయాల మరమ్మతులు, నిర్మాణాలు
- రూ.8 కోట్ల టీటీడీ నిధులతో కల్యాణమండం, భజన మండళ్ల ఏర్పాటు
- అభివృద్ధిపై చర్చకు రెడీ
- వానవోలు గ్రామంలో రూ.కోటీ 97 లక్షలతో శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నిర్మాణానికి మంత్రి సవిత భూమి పూజ



**,పెన్ సత్తా, జులై 04**వీబీ-జీ రామ్ జీ పథకం ద్వారా ప్రతి పంచాయతీకి రూ.2 కోట్లు వెచ్చించనున్నామని, ఈ నిధులతో ఆయా పంచాయతీల్లో రోడ్డు, ఇతర మౌలిక సదుపాయలు కల్పించనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పెనుకొండ నియోజక వర్గంలో రూ.6.45 కోట్లతో దేవాలయాల మరమ్మతులు, నూతన దేవాలయాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రూ.8 కోట్లతో టీటీడీ నిధులతో పెనుకొండలో కల్యాణమండపం నిర్మాణంతో పాటు నియోజక వర్గంలో 12 భజన మండళ్లు, దేవాలయాలకు మైక్ సెట్లు, ఇతర సౌకర్యాలుకల్పించనున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం వానవోలు గ్రామంలో రూ.కోటీ 97 లక్షలతో శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నిర్మాణానికి శనివారం మంత్రి సవిత భూమి పూజ చేశారు. అనంతరం అదేవిధంగా గ్రామంలో రూ. 70 లక్షలతో పూర్తి చేసిన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, నియోజక వర్గంలో దేవాలయాల మరమ్మతులు, నూతన దేవాలయాల నిర్మాణానికి దేవాదాయ శాఖ, టీటీడీ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశాయన్నారు. సీజేఎఫ్ నిధుల ద్వారా రూ.1.97 కోట్లతో శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నిర్మిస్తున్నామన్నారు. పెనుకొండ నియోజక వర్గంలో రూ.6.45 కోట్లతో పలు దేవాలయాలకు మరమ్మతులు చేయడంతో పాటు నూతన దేవాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టీటీడీ రూ.8 కోట్లు కేటాయించిందని, ఈ నిధుల్లో రూ.5 కోట్లతో పెనుకొండలో కల్యాణమండపం నిర్మిస్తున్నామని తెలిపారు. మరో రూ.3 కోట్లతో 12 భజన మండళ్లు, దేవాలయాలకు మైక్ సెట్లు, ఇతర సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.జాతీయ ఉపాధి హామీ పథక స్థానంలో అమలు చేస్తున్న వీబీ-జీ రామ్ జీ పథకం ద్వారా ప్రతి పంచాయతీకి రూ.2 కోట్లను కేటాయిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ నిధులతో ఆయా పంచాయతీల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయలు కల్పించనున్నట్లు వెల్లడించారు. నూతన వీబీ-జీ రామ్ జీ పథకం ద్వారా 125 పని దినాలు కల్పిస్తున్నామని, రోజుకు రూ.312లను కూలిగా ఇవ్వనున్నామని వెల్లడించారు. ఈ పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జగన్ తప్పొ రఫ్ఫా క్రెడిట్ తమకు వద్దని 16,350 కోట్లతో రాయలసీమలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి నాయకులు చంద్ర నిమ్మల శ్రీధర్ నరేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దాడి ఇన్‌స్టిట్యూట్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.















**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 04:** దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ ౘ టెక్నాలజీ (అటానమస్)లో 2026 సంవత్సరంలో పట్టభద్రు లైన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూజీవీ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు ముఖ్య అతిథిగా, గౌరవ అతిధి డాక్టర్. దిలీప్ కుమార్ చెరుకూరి సీఈవో - మెడివ్యాలీ - ఆంధ్రప్రదేశ్ - మెడ్ టెక్ జోన్ - ఏ.పి..హాజరయ్యారు. ముందుగా అతిథులు చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వైకుంఠరావు మాట్లాడుతూ, 2026 పట్టభద్రు లైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ విద్యా ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి జీవితంలో కొత్త దశలోకి అడుగుపెడుతున్నారని తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో పట్టభద్రు లైన విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందారని తెలియజేశారు. తదుపరి కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ, గ్రాడ్యుయేషన్ డే ప్రతి విద్యార్థి జీవితంలో ఒక మధుర మైన మైలురాయని పేర్కొన్నారు. విద్యార్థులు విజ్ఞానంతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్. దిలీప్ కుమార్ చెరుకూరి మాట్లాడుతూ నేటి

ఈ పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత మరియు నిరంతర అభ్యాసం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకొని విజయవంతమైన వృత్తి జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు.

చివరిగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు (వైస్-చాన్సలర్, జేఎన్‌టీయూజీవి) మాట్లాడుతూ ఉన్నత విద్య ద్వారా పొందిన జ్ఞానాన్ని సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. సాంకేతిక విజ్ఞానం, ఆవిష్కరణలు, పరిశోధన, నైతిక విలువలతో కూడిన వృత్తి జీవితాన్ని నిర్మించుకోవాలని, జీవితాంతం నేర్చుకునే దృక్పథాన్ని అలవర్చు కోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ అవార్డ్ అనగా అన్ని విభాగాలలో( అకడమిక్స్ ,పేపర్ పబ్లికేషన్స్, ఎన్పీటీఎల్ సర్టిఫికేషన్, ప్రొఫెషనల్ బాడీ మెంబర్షిప్, కళాశాల ఈవెంట్స్ ఆర్గనైజేషన్) 50 గ్రాములు వెండి మెడల్ ప్రధానం చేశారు. అదే విధంగా ప్రతి బ్రాంచ్ ( సివిల్,, ఈఈఈ , ఈసీఈ, సిఎస్ఈ, సి ఎస్ ఎం సి ఎస్ డి) నుంచి ఎకనామిక్ టాపర్స్ కి 25 గ్రాముల వెండి మెడల్ ని ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా 383 పట్టభద్రులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేశారు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ విజయవంతంగా ముగిసింది.

# బస్సులు ఆపు చెయ్యాలి అని వియ్యపు చిన్నా వినతి






**పరవాడ, పెన్ సత్తా, జులై 04:** మండలం లోని రావాడ పంచాయతీ ధర్మరాయుడుపేట జంక్షన్, బొట్టావాణిపాలెం, నునపర్తి జంక్షన్ లో బస్సులు ఆపు చెయ్యాలి వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ) డిమాండ్ చేసారు.

గాజువాక యలమంచిలి రోడ్డు లో ప్రయాణిశీచు బస్సులు ధర్మారాయుడుపేట జంక్షన్, బొట్టావాణిపాలెం, నునపర్తి జంక్షన్ లో బస్సులు ఆపడం లేదు అని, బస్సులు ఆపక పోవడం వలన ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్థులు, డ్యూటీ కి వెళ్లే, సాధారణ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు. అలాగే ఈ బస్సులు ఆపక పోవడం వలన ప్రభుత్వం నకు చెడ్డ పేరు తీసుకు రావడానికి ఈ ఏపీఎస్ఆర్టీసి యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని తెలియ చేస్తూ, 400 వై, 400 ఆర్ బస్సులు ప్రజలు చెయ్యి ఎత్తిన చోట బస్సులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ గాజువాక డిపో మేనేజర్ కి వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ) వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ బస్సులు ఆపకుండా వెళ్లి పోయిన డ్రైవర్స్, కండక్టర్ లు పైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. వెంటనే డిపో మేనేజర్ స్పందించి రేపటి నుండి అన్ని బస్సులు వారి కి అందరికి మేము ఆపమని చెప్పుతాము అని, మీకు ఇబ్బంది కలుగకుండా చూస్తాము అని తెలియు చేసారు. ఈ కార్యక్రమంలో మొల్లి శంకర్, రెడ్డి మాధవరావు,షఖిలా బేగం సైనాజ్ బేగం, (వార్డ్ మెంబెర్), జుబేధా ఖాతున్, మున్నీరా భేగం, నసీమా బేగం, సైరా భేగం, మౌలాభి, నసీరున్నిశ, రహీమున్నిషా, బొట్టా జగదీష్ పాల్గొన్నారు.

# కదిరి ఆర్టీసీ బస్సు స్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**కదిరి, ,పెన్ సత్తా, జులై 04:**:ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గారు పేర్కొన్నారు. శనివారం ఆయన కదిరి పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్‌ను ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు.బస్టాండ్ ఆవరణ అంతా తిరుగుతూ ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను, బస్టాండ్ నిర్వహణను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.బస్టాండ్ ఆవరణ, ప్లాట్‌ఫారాలు నిరంతరం పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడికక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని, పారిశుధ్య కార్మికులు క్రమం తప్పకుండా విధులు నిర్వహించేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు వేసవి, సాధారణ రోజుల్లో ఇబ్బంది కలగకుండా తాగునీటి సౌకర్యం అందు బాటులో ఉంచాలన్నారు. మరుగుదొడ్లను నిరంతరం శుభ్రం చేయిస్తూ, నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.బస్టాండ్‌లో వేచి ఉన్న పలువురు ప్రయాణికులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. బస్సులు సమయానికి వస్తున్నాయా,బస్టాండ్‌లో ఏవైనా సమస్యలు ఉన్నాయా,అని అడిగి తెలుసుకున్నారు.బస్టాండ్ లోపల ఉన్న దుకాణాలు, క్యాంటీన్లలో వస్తువులను, పానీయాలను గరిష్ట విక్రయ ధర కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరల పట్టికలను ప్రయాణికులకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ కమీషనర్,కదిరి తహాశీల్దార్ రెడ్డి శేఖర్, స్థానిక రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి స్ఫూర్తితో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను బలోపేతం చేయాలి.

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు .**



**పరవాడ పెన్ సత్తా, జూలై 04:** .విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సిఐటియు ఆధ్వర్యంలో తాడి కాలనీలో ఆయన చిత్రపటానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఎదురొడ్డి మన్యం గిరిజనులను సమీకరించి వీరోచిత పోరాటం సాగించిన అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్యోద్యమంలో చిరస్మరణీయ నాయకుడని కొనియాడారు. అడవి, భూమి, సహజ వనరులపై గిరిజనుల హక్కులను కాపాడేందుకు ఆయన చేసిన త్యాగాలు, పోరాటం నేటికీ ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో కార్పొరేట్ అనుకూల, సామ్రాజ్యవాద విధానాలను వేగంగా అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తోందని, సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తోందని విమర్శించారు. రైతులు, కార్మికులు, గిరిజనులు, యువత, పేద ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తూ కొద్దిమంది కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నట్లే, నేడు దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే సామ్రాజ్యవాద అనుకూల విధానాలను ప్రజలంతా ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు, దేశ స్వావలంబనను కాపాడేందుకు విస్తృత ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అల్లూరి ఆశయాల సాధనకు, గిరిజనుల హక్కుల పరిరక్షణకు, కాలుష్యానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదం-- కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరుస్తూ మరో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్ వెంకటలక్ష్మి, పి అప్పలాచారి, పి సన్యాసిరావు, కుమారి, త్రివేణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఎల్ లో సత్తా చాటిన సాత్విక్.

**అభినందించిన గ్రామస్తులు**






**పెన్ సత్తా, జూలై 04:** :ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా తిలకించిన ఏపిఎల్(ఆంధ్ర ప్రీమియర్ లీగ్)ఫైనల్ మ్యాచ్ జూలై 30 వ తేదీన జరగడం అందులో భీమవరం బుల్స్ విజేతగా నిలవడం పాఠకులకు విధితమే. భీమవరం బుల్స్ విజేతగా నిలిచి ప్రథమ స్థానం కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన బెందాలం. సాత్విక్ ను మఖరాంపురం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఇంకా మరెన్నో విజయాలు సాధించి జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంచిలి మాజీ పీఎస్ఎస్ అధ్యక్షులు తమరాల. శోభన్ బాబు, సీనియర్ క్రీడాకారులు టి.వి.రమణ, బెంధాలం. భోగేశ్వరరావు,విశ్వశాంతి యువజన సంఘక్రికెట్ టీం పూర్వ మేనేజర్లు తమరాల. రమణ, తమరాల. సూర్యనారాయణ, మరియు గ్రామప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# రాజయ్యపేట గ్రామంలో సర్ ఓటర్ వెరిఫికేషన్



**పెన్ సత్తా, జూలై 04:** నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో సర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఈఆర్వో రామా మణి బూత్ నంబర్లు 186, 187, 188, 189, 190లను సందర్శించారు సంబంధిత బిఎల్వోలు, బిఎల్ఏలతో ఇప్పటివరకు జరిగిన ఆన్‌లైన్ వెరిఫికేషన్ పురోగతిపై సమీక్షించారు. అనంతరం గ్రామంలోని ఓటర్లను నేరుగా కలిసి, వాటర్ వెరిఫికేషన్ సిబ్బంది, బి ఎల్ ఏ లు మీ వద్దకు వచ్చారా, వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారా, అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, ఆర్ ఐ , ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి మైలపల్లి ప్రసాద్ , బి ఎల్ ఓ శివాజీ , వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలోగాయపడ్డ ఉపాధి హామీ కార్మికురాలను ప్రభుత్వంఆదుకోవాలి.





**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్ రావు .**

**పెన్ సత్తా, జూలై 04:** : మండలంలో కలపాక పంచాయతీ స్వయంభు వరం రాంసాగర్ చెరువు నుండి మధు చెరువు వరకు కాలువ పూడిక తీత పనుల్లో శుక్రవారంఆరున్నర గంటల సమయంలో ఉదయం 55 మంది జి రామ్ జి పనులలో భాగంగా ఉదయం 9.30 గంటలకు కాలువతీత పనులు ప్రారంభించగా వారిలో పనిచేస్తున్న తుంపాల లక్ష్మి అప్పల నరసమ్మ అనే 46 సంవత్సరాల వయసు గల ఉపాధి హామీ కార్మికురాలు పనులు చేస్తుండగా ఒక పేలుడు సంభవించిందని దీంతోఒక కంటిని కోల్పోయింది. ఈ విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు, ఉపాధి హామీ కార్మిక సంఘం సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణతో కలిసి శనివారం గాయపడ్డ లక్ష్మీ అప్పల నరసమ్మను కలిసి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వయంవరంలో ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లిఉపాధి హామీ కార్మికులను ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు, పాము కాటికి గురైనప్పుడు, వడదెబ్బకి గురైనప్పుడు ప్రభుత్వ ఒక నిర్దిష్టమైన బీమా పాలసీని తయారు చేసి ఉపాధి హామీ కార్మికులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో సౌకర్యాలను పెంచాలని కార్మికులకు భద్రత కల్పించాలని మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని వారుడిమాండ్ చేశారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో వేతన చెల్లించడంతోపాటు ఆమె కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆమె పూడిక మట్టిని పారతో త్రవ్వగా గుర్తుతెలియని పదార్థం పేలడం తో ఆమె కన్ను పూర్తిగా తొలగించారు. శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించగా కుడి కన్ను పూర్తిగా కోల్పోయిందని అన్నారు. ఎడమ కన్ను కి ఆపరేషన్ చేయాలి అని చెప్పినట్లు తెలియజేశారు. జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని వారుకోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, పిడికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలియజేశారు.

# ఓటర్ల జాబితా సవరణలో నిర్లక్ష్యం వద్దు: జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్.



**పెన్ సత్తా, జూలై 04:** .ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరణను శతశాతం పూర్తి చేయాలని, ఈ విషయంలో బూత్ లెవెల్ అధికారులు ( బి ఎల్ ఓ ) ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు శనివారం నర్సీపట్నం నియోజకవర్గంలోని కృష్ణదేవిపేటను సందర్శించిన కలెక్టర్, అనంతరం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం ప్రాంతంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేస్తూ, ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి, వారిచే పూర్తి చేయించి, సకాలంలో వాటిని సేకరించాల్సిన బాధ్యత పూర్తిగా బి.ఎల్.ఓలదేనని స్పష్టం చేశారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. అలాగే, సర్వే వేగవంతంగా మరియు పారదర్శకంగా పూర్తి చేసేందుకు అవసరమైతే స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని కలెక్టర్ గడువు విధించారు.?అనంతరం నర్సీపట్నం ఆర్.డి.ఓ వి.వి. రమణతో కలెక్టర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఏయే ప్రాంతాల్లో ఎంత శాతం సర్వే పూర్తయిందో ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, ఆర్.డి.ఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ సురేంద్రతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వంగవీటి రంగా -ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పెన్ సత్తా, జూలై 04:** పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయ మని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు.

బెల్లంపూడి గ్రామం, ఆదిమూలం వారిపాలెం, నరేంద్రపురం గ్రామాల్లో స్వర్గీయ వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వర్గీయ వంగవీటి మోహనరంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయ మని పేర్కొన్నారు. యువత సమాజ సేవను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ రాష్ట్ర డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఏఎంసు చైర్మన్ చిట్టూరి శ్రీ నివాసరావు, టిడిపి కోఆర్డినేటర్ దాసరి వివి సత్యనారాయణ, తోలేటి చినకాపు, అరిగెల సూరిబాబు, మైపాల తాతాజీ, యడ్ల యేసుభాస్కరరావు, బీర వెంగమాంబ బాపూజీ, తాటికాయల వెంకటేష్, గుత్తుల చంటి, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వంగవీటి మోహనరంగా గారికి ఘనంగా నివాళులర్పించారు.

# సీతారామరాజు 129వ జయంతి వేడుకలు.

**పర్యాటక కేంద్రంగా కృష్ణదేవిపేటను అభివృద్ధి చేస్తాం: స్పీకర్ అయ్యన్నపాత్రుడు.**



**పెన్ సత్తా, జూలై 04:** మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలు నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. స్థానిక క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో అల్లూరి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు త్యాగాలను, ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చిన్న వయసులోనే అన్యాయాలను ఎదిరించి బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రపోయిన మహావీరుడు అల్లూరి అని కొనియాడారు.?గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అల్లూరి జయంతిని అధికారికంగా నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశారని ఆయన గుర్తుచేశారు. కృష్ణదేవిపేటలో అల్లూరి సమాధి ఉందని, అక్కడ పార్కును అభివృద్ధి చేసి, భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. లంబసింగికి వచ్చే లక్షలాది మంది పర్యాటకులు కేడీపేట అల్లూరి పార్కుకు కూడా వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనివల్ల నర్సీపట్నం ప్రాంతంలో వ్యాపారం పెరిగి ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎంపీలు, ఇతర ప్రముఖులు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని తెలిపారు.

అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి పాత్ర వెలకట్టలేనిదని, ఆయన ప్రాణత్యాగం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ వారి తుపాకులతోనే పోరాడిన ధీరుడు అల్లూరి అని
కొనియాడారు. అల్లూరి చరిత్ర నేటి తరానికి తెలిసేలా ఆయన పోరాట ఘట్టాలను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ఈ దిశగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకోవాలని కోరారు.?ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దాట్ల సూర్యనారాయణ రాజు, జనసేన ఇన్చార్జి సూర్యచంద్ర, ప్రముఖులు గణపతిరాజు సూర్య బంగార్రాజు, జంపన నాగేంద్ర రాజు, క్షత్రియ పరిషత్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి నాయకులు ఆధ్వర్యంలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ.

**పెన్ సత్తా, జూలై 04:** ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సూచనల మేరకు
పేట బయ్యవరం గ్రామ సచివాలయంలో రైతులకు వరి విత్తనాలు కూటమి నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు (శేషు) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఈ మధ్యకాలంలోనే అన్నదాత సుఖీభవ రైతులకు వేయడం జరిగింది అని చెప్పడం జరిగింది వరి విత్తనాల పంపిణీ చేయడం వల్ల రైతులు హర్షం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంజి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ మొగ్గ గోవిందరావు గుప్త మొగ్గ బాబురావు ఎడ్ల కాంతారావు కంబాల శ్రీనివాసరావు తోట వెంకట్ ఏ శ్రీను అర్ శ్రీనివాసరావు అచ్యుతురావు ఆది ప్రగడ నాని మరియు రైతులు పిఎన్ఆర్ పేట బయ్యవరం ములకలపల్లి కూటమి నాయకులు పాల్గొన్నారు



